www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 137 | శనివారం | 15, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## టిటిడితో తాడోపేడో తేల్చుకుంటాం

- తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి
- సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల,మార్చి14 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరిం చారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం

మిగతా 2లో..



## దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా..?

- జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందే
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మార్చి14(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ అల్లరి చేయడం ద్వారా సమస్యలను డైవర్ట్ చేయాలని చూస్తోందని, తమ తప్పుల కప్పిపుచ్చుకునేందుకు యత్నిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. అసెంబ్లీలో స్పీకర్‌ను అవమానించిన జగదీశ్ రెడ్డి నీతి వాక్యాలు పలుకుతున్నారని మండిపడ్డారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా

మిగతా 2లో..




## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- చర్చలు విఫలం కావడంతో సమ్మె యధాతథం

**న్యూఢిల్లీ,మార్చి14(వార్త వేదిక సూర్య):** బ్యాంకు ఉద్యోగులు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్స్‌తో జరిగిన చర్చలు విఫలమయ్యాయని బ్యాంకు యూనియన్లు తెలిపాయి. దీంతో ప్రణాళిక ప్రకారం మార్చి 24- 25 తేదీల్లో యథావిధిగా సమ్మె జరుగుతుందని స్పష్టం చేశాయి. ఐబీఏతో జరిగిన సమావేశంలో అన్ని కేడర్లలో నియామకాలు, ఐదు రోజుల పని దినాలు వంటి సమస్యల్ని యూఎఫ్‌బీయూ సభ్యులు లేవనెత్తారు. వీటిపై జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ

మిగతా 2లో..



## భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,మార్చి14(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం

మిగతా 2లో..




## చట్టం వాళ్ళకి చుట్టమా..?

- సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేసేది ప్రభుత్వాలే...
- ఆర్టీఐ కమిషనర్‌ల నియామకం పట్లా ఇంతా నిర్లక్ష్యమా...?
- ధ్వజమెత్తిన ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్



**హైదరాబాద్,మార్చి 14(వార్త వేదిక సూర్య):** సమాచార హక్కు చట్టం అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం చైర్మన్ బత్తుల గణేష్ మండిపడ్డారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం కోసమే ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి తెచ్చుకున్న చట్టమే ఈ సమాచార హక్కు చట్టం. ఈ చట్టం 2005 లో అమలులోకి వచ్చిందన్నారు. సహ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అయిన కూడా సరిగ్గా అమలు కాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం అనే పదాలకి విలువ లేకుండా చేస్తూ, నిర్లక్ష్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకి అవగాహన కల్పించే విషయంలో విఫలం చెందారన్నారు. ప్రాథమికంగా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార బోర్డు ఏర్పాటు విషయం మొదలుకొని, అందులో పొందుపరిచే విషయాల వరకు చాలా చోట్ల వైఫల్యాలు దర్శనమిస్తున్నాయి. ఎక్కడో కొన్ని చోట్ల సమాచార బోర్డు ఏర్పాటు చేసిన సరైన, ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్ వరకు ఎప్పుడో అక్కడ విధులు నిర్వహించి వెళ్ళిన వారి పేర్లే దర్శనమివ్వడం విడ్డూరం. ఈ చట్టం మీద ఏదో కొద్ది మందికి అవగాహన ఉండి ఏదైనా సమాచారం

మిగతా 2లో..



## అసెంబ్లీ నుంచి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్!

- వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు ఆందోళన
- అసెంబ్లీని అడ్డాగా చేసుకుని కాంగ్రెస్ అరాచకాలకు పాల్పడుతుంది
- సమరోత్సాహంతో కదిలి నిరసన విజయవంతం చేశారు
- బీఆర్ఎస్ సైన్యానికి ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్

**హైదరాబాద్,మార్చి14(వార్తవేదిక సూర్య):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని శాసనసభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదిలాబాద్ టూ ఆలంపూర్ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్య కర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను కాలబెట్టారు. ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినదించారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం అన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సిఎం రేవంత్ రెడ్డి సస్పెన్షన్లను ఆయుధంగా మలుచుకున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రతిరూపమైన అసెంబ్లీని తన నియంతృత్వ పోకడలతో రేవంత్ రెడ్డి భ్రష్టుపట్టించారని విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా చెయ్యని రేవంత్ రెడ్డి, తన చేతకానితనం బయటపడొద్దనే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకులపై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కితే ప్రజా కోర్టులో తేల్చుకుంటామన్నారు.

పార్టీ పిలుపు మేరకు తెలంగాణ గ్రామ గ్రామాన సమరోత్సాహంతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఎండగట్టిన కార్యకర్తలు, నాయకులకు కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను, హామీల అమలు మోసాన్ని ఇదే స్ఫూర్తితో ఎప్పటి కప్పుడు ఎండగడదామని పిలుపునిచ్చారు.



## ఏప్రిల్‌లో తెలంగాణ బీజేపీకి కొత్త బీసీ అధ్యక్షుడు..!?

- కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవి
- బిసి నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు
- జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు?

**న్యూఢిల్లీ,మార్చి14(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని

మిగతా 2లో..

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు..!

- రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,మార్చి14(వార్తవేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హోదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రంమాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు.

మిగతా 2లో..

## వాళ్లని రిటైర్ చేస్తేనే బీజేపీకి మంచి రోజులు

- ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల
- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతే తప్ప రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



**హైదరాబాద్,మార్చి13(వార్త వేదిక సూర్య):** పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు.

మిగతా 2లో..

## మనం నిలబడ్డాం.. టిడిపిని నిలబెట్టాం

- 11 ఏండ్ల పోరాటం.. 11స్థానాలకు వారిని పరిమితం చేశాం
- అసెంబ్లీ గేటును తాకనీయమన్నారు...
- వందశాతం స్ట్రయిక్ రేటుతో సాధించి చూపాం
- ఎన్నికల్లో ఓడినా అడుగు ముందే వేసి చూపాం
- జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగం



**పిఠాపురం,మార్చి14(వార్త వేదిక సూర్య):** జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని..ఎన్నో కష్టష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని అన్నారు. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం శివారులోని చిత్రాడలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ఆయన

మిగతా 2లో..

## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

- స్పీకర్‌నే నిందించి...నిరసనలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం



**హైదరాబాద్,మార్చి14(వార్త వేదిక సూర్య):** చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు.

మిగతా 2లో..

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల ఫలితాలు విడుదల



**హైదరాబాద్,మార్చి14(వార్త వేదిక సూర్య):** తెలంగాణ గ్రూప్-3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు

మిగతా 2లో..

## ఏప్రిల్‌లో తెలంగాణ బీజేపీకి
# కొత్త బీసీ అధ్యక్షుడు..!?

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు.భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

## వాళ్లని రిటైర్ చేస్తేనే బీజేపీకి మంచి రోజులు

(మొదటి పేజీ తరువాయి)

ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నార న్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## టిటిడితో తాడోపేడో తేల్చుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 24,25 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై ఎటువంటి పరిష్కారం లభించలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంలాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ అన్నారు. అందుకే ముందు ప్రకటించినట్లుగానే రెండు రోజుల పాటు సమ్మె ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయడం వంటి డిమాండ్లతో యూఎఫ్‌బీయూ తొలుత సమ్మెను ప్రకటించింది. ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలకు సంబంధించి ఇటీవల జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కూడా ఈ యూనియన్లు కోరుతున్నాయి. ఇటువంటి చర్యలు ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తాయని ఆరోపిస్తున్నాయి. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఆసోసియేషన్. ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఎఐబీఓసీ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంలాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ వంటి ప్రధాన బ్యాంకు సంఘాలు ఉన్నాయి.

## చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు.

అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

# చట్టం వాళ్ళకి చుట్టమా..?

(మొదటి పేజీ తరువాయి)

కోసం దరఖాస్తు చేసుకున్న కూడా చేసిన అవినీతి అక్రమాల ఎక్కడ బయట పడతాయో అనే భయంతో మా దగ్గర సమాచారం లేదని, ఇవ్వకూడదని, డొంకతిరుగుడు సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసే అధికారులే ఎక్కువ ఉన్నారు. కొన్ని చోట్ల అధికారులు పేరుకు మాత్రమే పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలెట్ అధికారి గా ఉన్నామా అంటే ఉన్నాము అనే ధోరణిలో బోర్డులకే అంకితమయ్యారు.

సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల లోపు సమాచారం ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స హ చట్టం విషయంలో చాలా మంది అధికారులకే అవగాహన లేదని, చట్టం ప్రకారం ఏ సెక్షన్లు ఏమి తెలియపరుస్తున్నాయో సరిగ్గా చూడకముందే, తెలుసుకోక ముందే డొంక తిరుగుడు సమాధానాలు పంపడం విడ్డూరమన్నారు. అన్నీ జిల్లాలలో జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారు. కానీ అన్ని చోట్లా పేరుకు మాత్రమే కమిటీ లు పేపర్లు, ఆర్డర్ లకి, జీవో లకి మాత్రమే పరిమితం అయ్యాయి. ఎక్కడ కూడా సరైన విధానంగా అమలు జరగక పోవడం సిగ్గుచేటన్నారు.

### కమిషన్ల నియామకం

సమాచార హక్కు చట్టం అమలు విధానంలో కేంద్రంలో, రాష్ట్రంలో కమిషన్ ఏర్పాటు చట్టంలోని 12,15 నిబంధనల ప్రకారమే ఏర్పాటు కావాల్సిన కమీషనర్ ల నియామకం చేపట్టకపోవడం ఎంత విడ్డూరమో అర్థమవుతుందన్నారు.

### జరిమానాలు, శిక్షలు

పౌరులు ఇచ్చిన దరఖాస్తును తీసుకోవడానికి నిరాకరించిన, ఎక్కువ దరఖాస్తు రుసుము కోరిన, అసంపూర్తి సమాచారం ఇచ్చిన, తప్పుడు సమాచారం ఇచ్చిన సమాచారం ఉన్న రికార్డులు, ఫైల్స్, దరఖాస్తును గాని ధ్వంసం చేసిదేనిన, సమాచారం ఇవ్వకుండా అడ్డుకున్న సమాచార హక్కు చట్టం ప్రకారం నేరాలు గా




పరిగణిస్తారు. వీటిలో ఏ చర్యకు పాల్పడిన స హ చట్టంలోని సెక్షన్ 20(1) ప్రకారం రోజుకు రూ.250/- నుండి గరిష్ఠంగా రూ.25000/- రూపాయల వరకు జరిమానా విధిస్తారు. దరఖాస్తు దారుడు మొదటి అప్పీల్, రెండవ అప్పీల్ చేసిన కావాలని అధికారులు ఉల్లంఘన చర్యలకి పాల్పడితే చట్టంలోని సెక్షన్ 20(2) ప్రకారం క్రమ శిక్షణ చర్యలు చేపడతారు. దరఖాస్తు దారుడు సమాచారం కోరిన సమయంలో ఏదైనా ఆర్థిక పరమైన నష్టాలు వేస్తే సెక్షన్ 19(8) ప్రకారం కమిషన్ ముందు అన్ని ఆధారాలతో సమర్పిస్తే, ఆ నష్టపరిహారం మంజూరు చేస్తారు. స హ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం కమిషన్ జారీ చేసిన ఆదేశాలపై దావా వేయ రాదు, ఏ న్యాయస్థానాలు కూడా విచారణ చేపట్టారాదు, ప్రశ్నించక ూడదు. అదేవిధంగా సెక్షన్ 21 ప్రకారం దరఖాస్తుదారుడిపై ఎలాంటి దావాలు, న్యాయ విచారణ, చట్టపరమైన చర్యలు తీసుకోకూడదు.

### దరఖాస్తు గోప్యత

దరఖాస్తుదారుడు కావలసిన సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న పేరు, చిరునామా, తదితర వివరాలు గోప్యంగా ఉంచాలి, కాదని దరఖాస్తు దారుడు పేరు, చిరునామా, తదితర వివరాలు నిర్లక్ష్యంగా, ఉద్యేశ పూర్వకంగా బయట పెడితే సంబంధిత అధికారులకు మూడేళ్ల జైలు శిక్ష లేదా రూ.50000/- రూపాయల జరిమానా విధిస్తారు.

సమాచార హక్కు చట్టం -2005 సరైన అమలు విధానంలో కృషి చేస్తున్న ఆర్టీఐ ఆక్టివిస్ట్ ఫోరం సంస్థ ముందుండి నడుస్తుందని, సంస్థ నందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో నూతన కమిటీల నియామకలు చేపట్టినట్లు సంస్థ చైర్మన్ బత్తుల గణేష్ తెలిపారు. చట్టం విషయంలో గాని, అవగాహన విషయంలో గాని, కమిటీల ఏర్పాటు ప్రక్రియ విషయంలో 9951133858 ను సంప్రదించాలని కోరారు. రానున్న రోజుల్లో సమాచార హక్కు చట్టం- 2005 పై విస్తృత పోరాటం చేస్తూ, ప్రజలందరికీ అవగాహనా కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేయుటకు ప్రణాళిక రూపొందించినట్లు, ఈ అవినీతి నిర్మూలన, అవగాహన కార్యక్రమాలకి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

# మనం నిలబడ్డాం.. టిడిపిని నిలబెట్టాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు.'మనం నిలబడ్డాం..పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయి నప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటే అది జనసేన పవర్ అని అన్నారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ వివరించారు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడతామని ప్రకటించారు. . కరెంట్ షాక్ కొట్టి చావుబతుకుల్లో ఉంటే కొండగట్టు అంజన్న ప్రాణం పోశాడు. దాశరథి సాహిత్యం చదివి ప్రభావితం అయ్యా. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. మిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలి. జనసేన సభకు వచ్చి సినిమాల గురించి మాట్లాడవద్దు. ఎందుకంటే.. ఇక్కడున్న జనసైనికులంతా ప్రాణాలకు తెగించి వచ్చారు. 450 మంది జనసైనికులు సినిమాలను కాదు.. సిద్ధాంతాలను నమ్మి చనిపోయారు. వారి గౌరవం కోసం ఇక్కడ సినిమాల గురించి మాట్లాడవద్దని చెబుతున్నని అభిమానులను సుతిమెత్తగా వారించారు. అనేక ఇబ్బందులు పడి 11 ఏళ్లు పార్టీని నడిపా. మన పార్టీకి 11వ సంవత్సరం.. వాళ్లను 11 సీట్లకు పరిమితం చేశాం. నేను రాజకీయాల్లోకి వచ్చేందుకు సినిమా ఉపకరణం మాత్రమే.ఖుషీ సినిమా చూసి గద్దరన్న నన్ను ప్రోత్సహించారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీపతి రాముడు నన్ను ఎంతో ప్రభావితం చేశారు. సగటు మధ్యతరగతి మనిషిగా బతకడమే నా కోరిక. చంటి సినిమాలో మీనాను పెంచినట్టు నన్ను పెంచారు. అలాంటి నేను సినిమాలు చేస్తానని, రాజకీయాల్లోకి వస్తానని ఎవరూ ఊహించి ఉండరు. నేను డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐను కావాలని మా నాన్న అనే వారు. బయటకు వెళ్తే ఏమవుతానో అని మా ఇంట్లో నిత్యం భయపడేవారని పవన్ అన్నారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్ధాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? పార్టీ పెట్టాలంటే నాన్న ముఖ్యమంత్రి, మామయ్య కేంద్ర మంత్రి అయ్యుండాలా? బాబాయిని చంపించి ఉండాలి అని ఎక్కడా రాసిలేదు కదా? దశాబ్దం పాటు పార్టీని నడిపానంటే.. వ్యక్తిగత జీవితం నుంచి ఆరోగ్యం వరకు ఎంతో కోల్పోయా. అయినా.. ఈ జయకేతనం సంతృప్తి నిచ్చింది. సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగ లగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో అన్నారు.

వ్యక్తిగా ఎదగాలి, అధికారమే ముఖ్యం.. దాని కోసం గూండాలను వాడుకుంటాం.. హత్యలు చేయిస్తాం. రూ.వేల కోట్లు దోచేస్తాం. కులాల మధ్య చిచ్చు పెడతాం.. కోడికత్తిని వాడుకుంటాం. తద్వారా లాభపడతామన్నది ఇంకో పద్ధతి. నేను అలాంటివి ఎంచుకోలేదు. సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే దేశం కోసం నిలబడే యువత రావాలి అన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కనీసం వందమందిని ఎంపిక చేసి దేశం కోసం తయారు చేస్తామని అన్నారు. ఇక పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆద్యంతం ఉద్వేగంగా, ఉత్తేజపూరితంగా, దేశం కోసం తానో సైనికుడిని అన్న తీరుగా సాగింది. ఓ రకంగా చెప్పాలంటే జనసేన జయకేతనం సభలో పవన్ కళ్యాణ్ గర్జించారు. నిర్భంధాలను చిత్తు చేసి.. అధికార పీఠం ఎక్కిన తీరును ప్రస్తావించారు. అన్యాయాన్ని, అక్రమాలపై తన పోరాటం ఎప్పటికీ ఆగదని ఉద్ఘాటించారు. పవన్ తనప్రసంగం ప్రారంభిస్తూ.. ఎంతో స్ఫూర్తిదాయకమైన పాటను ప్రస్తావించారు. అచ్చమిల్లై.. అచ్చమిల్లై అంటూ సాగే పాటను పాడారు. భయం లేదు.. భయం లేదు.. అంటూ తన ధైర్యానికి కారణాన్ని పేర్కొన్నారు జనసేనాని. ఇల్లేమో దూరం.. చేతిలో దీపం లేదు.. గుండె ధైర్యమే కవచంగా ధరించిన వాడిని కనుకే.. అన్నీ ఒక్కడినే అయి.. 2014 లో జనసేన పార్టీ స్థాపించాను. భావ తీవ్రత ఉంది కాబట్టే 2018 లో పోరాట యాత్ర చేశాం. ఓటమి భయం లేదు కాబట్టే 2019 లో పోటీ చేశాం. ఓడినా అడుగు ముందుకే వేశాను. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకోవడమే కాకుండా.. నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం అన్నారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని అక్రమంగా జైలులో బంధించారు. వారి పార్టీ సీనియర్ నాయకులను రోడ్డు మీద రావాలంటే భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడిపై చేయని కుట్ర లేదు, తిట్టని తిట్టు లేదు, వేయని నిందలు లేవు. ఈ ఎన్నికలో అసెంబ్లీ గేటు



కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి తొడలు గొట్టినవారికి బుద్ధి వచ్చేలా ఆ గేట్లను బద్దలు కొట్టాం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్‌లో ఇద్దరు ఎంపీలతో అడుగు పెట్టాం. దేశమంతా తల తిప్పి తిరిగి చూసేలా ఘన విజయం సాధించాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నిలబెట్టాం. ఈరోజు జయకేతనం ఎగురవేస్తున్నాం. అలాగే తెలంగాణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన జన్మ స్థలం తెలంగాణ అయ్యింది.. కర్మ స్థలం ఆంధ్రప్రదేశ్ అయ్యింది. కృష్ణమాచార్య మాటలు.. మాకే కాదు.. మన ప్రజలకు ఊతమిచ్చాయి. నా గుండె లోత్తుల్లో నుంచి మీ అందరికీ ధన్యవాదాలు. మూగబోయిన కోటి మంది తమ్ముళ్ల గళాన్ని వినిపించిన నా తెలంగాణా కోటి రతనాల వీణ. అలాంటి కోటి ధివిటీల కాంతి జ్యోతి తెలంగాణా. ఆనాడు కరెంటు షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాకు చనిపోోయిన నాకు కొండగట్టు ఆంజనేయుడి ఆశీస్సులు.. నన్ను ప్రేమించే ప్రజల దీవెన నాకు ఊపిరి ఇచ్చింది. అలాంటి తెలంగాణ బిడ్డలందరికీ నా హృదయపూర్వక వందనాలు. బండెనక గట్టి.. పదహారు బండ్లు కట్టి.. అంటూ కాళ్లకు గజ్జె కట్టి.. చేతికి కర్ర పెట్టి.. ఆటని, పాటని ఆయుధంగా మలిచిన వాడు.. యువతలో స్ఫూర్తిని నింపినవాడు. నేను కనిపిస్తే ఎలా ఉన్నావు తమ్ముడు అని ఆప్యాయంగా పలకరించే.. మన దగ్గర లేని నా గద్దరన్న. మా ఆడపడుచులు, వీర మహిళల స్ఫూర్తి, పోరాటాన్ని నేను మరువను. మీరంతా రాణి రుద్రమలు.. జనసేన వీరమహిళలు.. అందరి క్షేమం కాంక్షించే సూర్య కిరణాల లేలేత కిరణాలు. తేడా వస్తే కాల్చి ఖతం చేసే లేజర్ భీమ్‌లు.. మా జనసేన వీర మహిళలు అంటూ తన ప్రసంగంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపారు పవన్ కల్యాణ్.తన ప్రసంగం సందర్భంగా పవన్ కల్యాన్ భారత్ మాతాకీ జై అని నినదించారు. నేడు హోలీ పండుగ.. మైత్రిని పంచే పండుగ. చెడు పోయింది.. మంచి వచ్చింది అని ఉత్సవం చేసే పండుగ. మన జయకేతనం ఎగుర వేసిన రోజు.. హోలీ రావడం యాధృచ్ఛికం కాదు.. భగవంతుని నిర్ణయం. తమిళనాడు షణ్ముఖ యాత్రకు వెళితే.. నాపై ఎంతో ప్రేమ చూపించారు. తమిళనాడు ప్రజలందరికీ మనస్ఫూర్తిగా నా నమస్కారాలు. మహారాష్ట్ర వెళితే.. సినిమా పరంగా కాకుండా రాజకీయ పరంగా కూడా నాపై అబిమానం చూపారు. ఎన్డీయే కూటమి కోసం అక్కడ ప్రచారం చేయగా.. 95శాతం విజయం సాధించాం. కర్నాటకలో కూడా నా మీద ప్రేమ చూపించేవాళ్లు ఎంతో మంది ఉన్నారు. బహుభాషా ప్రావీణ్యం ఎంతో మంచిది అన్న పవన్.. భారత్ మాతాకీ జై అని నినదించారు. 2009 లో ప్రజారాజ్యంతో నా రాజకీయం ప్రారంభమైంది. కానీ 2003 లో నా తండ్రికి చెప్పా.. నేను రాజకీయాల్లోకి వస్తా అని. నేను సమాజం మీద బాధ్యతతో ఆలోచించా. సినిమాల పరంగా ఎదగాలని అనుకోలేదు. నా ఖుషీ సినిమా చూసి.. గద్దర్ మా అన్నయ్యల ద్వారా నన్ను కలిశారు. ఏ మేరా జహా అనే పాటలో నా సీన్స్ చూసి.. నన్ను గద్దర్ అభినందించారు. ఆ తర్వాత మా ఇద్దరి మధ్య అన్నదమ్ముల అనుబంధం ఏర్పడింది. 2006 లో ఢిల్లీ నుంచి ఒక ప్రొఫెసర్ వచ్చి రాజకీయాల్లోకి వస్తారా అని నన్ను అడిగారు. నాకు అప్పుడు రాజకీయాలపై అవగాహన లేదని, మెచ్యూరిటీ వచ్చాక వచ్చి కలుస్తా అని చెప్పాను. ఆ వ్యక్తిని ఇప్పటికీ అప్పుడప్పుడు కలుస్తూ ఉంటాను. ఆయనే ప్రొఫెసర్ శ్రీపతి రాముడు గారు. నన్ను సినిమాల్లో చూసి ఓజీ అంటున్నారు. నేను సమాజం కోసం ఆలోచన చేసే ఇటువంటి వారిని చూస్తాను. అణగారిన వర్గాల కోసం పని చేసే వ్యక్తి మన ప్రొఫెసర్ గారు. నా గుండెల నుంచి ప్రొఫెసర్ గారికి ప్రేమను మాత్రం ఇవ్వగలను.. అంటూ సన్మానించిన పవన్ కళ్యాణ్. 11 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టినప్పుడు ఒక్కడినే.. ఈ 11 యేళ్లల్లో నేను పడ్డ కష్టాలు, బాధలు ఏమిటో కొంతైనా మీతో పంచుకుంటాను. మీ అందరినీ గుండెల్లో పెట్టుకున్నాను. మీరే నా కుటుంబం అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## గ్రూపు-3 సర్వీస్ పోస్టుల
# ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్-3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు..!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, మీ సంబంధం మీకే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో మీ పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామాగ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు.

చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# దళిత స్పీకర్‌ను అవమానించడం సబబేనా..?

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ కూడి సిగ్గు లేకుండా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేయడం సరైనదేనని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ.. బిఆర్ఎస్ నేతలు నిరసనలు చేయడం మరింత దుర్మార్గమని అన్నారు. గతంలో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వం దళితులకు విలువ ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పుడు తమ స్పీకర్‌ను బిఆర్ఎస్ అవమానించిందని మండిపడ్డారు. కెటిఆర్‌కు దళితులపై ఉన్న ప్రేమేంటో ప్రజలంతా గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న మీరు స్పీకర్‌కు ఇస్తున్న విలువ ఏంటో తెలుసుకోవాలని పేర్కొన్నారు. దళిత స్పీకర్‌ను అవమానించి, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తాననడం సిగ్గు చేటని అన్నారు. కెటిఆర్‌కు దళితులపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని.. రెచ్చగొట్టేలా మాట్లాడి అసెంబ్లీని స్తంభింప చేస్తున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరి యాగీని ప్రజలు చూస్తున్నారని, వీరికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని షబ్బీర్ అన్నారు.

## భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






# రాజేంద్రనగర్ సర్కిల్లో ఘనంగా హెూలీ వేడుకలు

**గండిపేట్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** హెూలీ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లిలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకొని హెూలీ పండుగను ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

## పాల్గొన్న రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్,మార్చి 14(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు అడికె జనార్ధన్, స్థానిక డివిజన్లో నుంచి యువ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూలీ



సంబరాల్లో డివిజన్లోని నాయకులు, కార్యకర్తలు కలిసి హెూలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, బబ్లు రెడ్డి, నవారు మురళి, మధుసూదన్ రెడ్డి, రావుల భాస్కర్, పొప్పుట్, డివిజన్లోని యువ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీతాఫాల్మండి డివిజన్‌లో ఘనంగా హెూలీ సంబరాల వేడుకలు

**సికింద్రాబాద్ మార్చి 14(వార్త వేదిక సూర్య):** సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ...



ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరియు డివిజన్ ప్రజలకు హెూలి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు

# మార్కండేయనగర్ కాలనీలో హెూలీ సంబరాలు

**గండిపేట్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం డివిజన్ పరిధిలోని మార్కెండేయనగర్‌లో కాలనీ వాసులు చిన్నాపెద్ద అందరూ కలిసి




రంగులు పూస్తూ హెూలీ సంబరాలను జరుపుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. యూవకులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబరం.. రంగుల సంబరం..

**తొర్రూర్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** తొర్రూర్ మండల వ్యాప్తంగా శుక్రవారం హెూలీ పండుగ వేడుకలను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు.మండల లో ఏ వీధిలో చూసిన హెూలీ ముఖ్యంగా చిన్నారులు, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుని కేరింతలు కొడుతు ఆడారు. కొందరు ఆడిన తర్వాత చెరువులు, బావుల్లో స్నానం చేశారు.రోజంతా సరదాగా గడిపారు.



# చిలుకూరులో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న గ్రామస్తులు యువకులు

## హెూలీ పండుగ స్నేహానికి సంతోషానికి ప్రతీక

**మొయినాబాద్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల చిలుకూరు గ్రామంలో ఘనంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు హెూలీ రంగుల కేళి అంటూ చిలుకూరు గ్రామస్తులు వయసుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా గంతులేశారు. ఒకరిపై ఒక రంగులు చల్లుకుంటూ ఆనందం లో మునిగితేలారు. కొంతమంది యువకులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు మంచిరేవుల శ్రీరాములు మాట్లాడుతూ హెూలీ మన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు లోతుగా పాతుకపోయిన శక్తివంతమైన పండగని చెడుపై మంచి విజయం సాధించిన రోజుఅని గ్రామ ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.

యువకులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారని చిలుకూరులో శుక్రవారం నాడు హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి తెల్లవారుజాము నుంచే గ్రామవీధులలో యువత పెద్ద ఎత్తున బయటకు వచ్చి హెూలీ



సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి రాముని దహన కార్యక్రమంలో ప్రతివాడలలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో గ్రామస్తులు యువకులు గ్రామంలో పెద్దలు కులమతాలకు అతీతంగా తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారని అన్నారు .రంగుల పండుగ హెూలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హెూలీ నాడు గ్రామమంతా సుఖ సంతోషాలతో కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మత్స్యకార అధ్యక్షుడు యాదయ్య డబ్బా రాములు ముదిరాజ్, బిజెపి నాయకులు దర్గా నరేందర్ ,గరుగు రాజు ముదిరాజ్ , వడ్ల కృష్ణ చారి, గ్రామ యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా హెూలీ సంబరాలు

## పాల్గొన్న చిలుకూరు గ్రామ యువకులు

**మొయినాబాద్ మార్చ్ 14 (వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో హెూలీ వేడుకలు అంబరాన్నంటాయి. రంగుల పండుగకు చిలుకూరు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని, చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులతో పరస్పరం మునిగిపోయారు. హెూలీకి ముందు రోజు హెూలీ కామదహనాన్ని ఘనంగా నిర్వహించి, దుష్టశక్తుల వినాశనానికి నిదర్శనంగా ప్రదక్షిణలు చేశారు. ఉదయం నుంచే



ప్రత్యేక కార్యక్రమాలు, డిజే మ్యూజిక్, పాటలు, నృత్యాలతో మొత్తం ఉత్సాహభరితంగా మారింది. పిల్లలకు, ప్రత్యేకంగా డీజే ఆటపాటలు, నిర్వహించారు. ఈ సందర్భంగా అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ. చిలుకూరులో హెూలీ వేడుకలను ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ పండుగ ద్వారా అందరిలో స్నేహభావం ఐక్యత, అనురాగాన్ని పెంపొందించుకోవడం మా లక్ష్యమని పేర్కొన్నారు. హెూలీ కార్యక్రమాలను ఘనంగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో వంశీ గౌడ్. అభిలాష్ గౌడ్ ఎస్.బాల కృష్ణ సాయి కిరణ్ టి. సాయి రామ్ఎస్. తరుణ్, సాయిపి. నితీష్, తదితరులు పాల్గొన్నారు





# భవానీకాలనీలో ఘనంగా హెూలీ సంబరాలు

**గండిపేట్,మార్చి 14(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డ్‌లో గల భవాని కాలనీలో హెూలీ వేడుకలు అంబరాన్నంటాయి. రంగుల పండుగకు కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరై, చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులతో పరస్పరం మునిగిపోయారు. హెూలీకి ముందు రోజు హెూలీ కామదహనాన్ని ఘనంగా నిర్వహించి, దుష్టశక్తుల వినాశనానికి నిదర్శనంగా ప్రదక్షిణలు చేశారు. ఉదయం నుంచే ప్రత్యేక కార్యక్రమాలు, డిజే మ్యూజిక్, పాటలు, నృత్యాలతో కాలనీ మొత్తం ఉత్సాహభరితంగా మారింది. పిల్లలకు, మహిళలకు ప్రత్యేకంగా ఆటపాటలు, ఫోటో సెషన్ నిర్వహించారు. నిర్వాహకులు అర్జున్, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, విజయ్ హెూలీ స్పెషల్ వంటకాలు సిద్ధం చేసి, అందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ భవాని కాలనీలో హెూలీ వేడుకలను ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ పండుగద్వారా అందరిలో ఐక్యత, అనురాగాన్ని పెంపొందించుకోవడం మా లక్ష్యమని పేర్కొన్నారు. హెూలీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అర్జున్, వారి బృందానికి అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు అశోక్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వర్ రెడ్డి, ఇతర సభ్యులు తిరుపతి రెడ్డి, చక్రధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, కిరణ్ బుద్దే కృతజ్ఞతలు తెలిపారు.

# చిలుకూరులో అంబరాన్నంటిన సంబరాలు

## హెూలీ సంబరాల్లో యువకులు

**మొయినాబాద్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలో గ్రామంలో అంగరంగ వైభవంగా హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి గ్రామంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు కుల మతాలకు బేధం లేకుండా ఘనంగా జరుపుకుంటారని ఈ హెూలీ సమయంలో పెద్దలు చిన్నారులు అన్ని వయసుల వారు రంగులతో తడిచి ముద్దయ్యారు రంగులు పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వల్ల స్నేహబంధాలు ప్రేమ సౌభాగ్యాలు పెరుగుతుందని హెూలీరంగులతో రంగులు చల్లుకోవడం వలన మరింత ప్రేమ ప్రేమ భావం పెరుగుతుందని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో రంగులమయంతో సంతోషంగా ఉండాలని ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు ఒకరికొకరు తెలుపుకున్నారు ఘనంగా



హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ రంగుల కేళి అంటూ యువకులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఆనందంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. చిలుకూరులో శుక్రవారం నాడు హెూలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. తెల్లవారుజాము నుంచే పట్టణంలో పురవీధులలో యువత పెద్ద



ఎత్తున బయటకు వచ్చి హెూలీ సంబరాలు చేసుకున్నారు. గురువారం రాత్రి కముని దహన కార్యక్రమంలో ప్రతివాడలలో యువత పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ రంగుల హేలిలో అందరూ కలిసి ఆనందంగా జరుపుకున్నారు.రంగుల పండుగ హెూలీ, అందరి జీవితాలను రంగులతో నింపాలని ఈ హెూలీ నాడు కష్టాలన్నీ తొలగిపోవాలని జీవితం ఆనందమయం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారు.

# ఘనంగా హెూలీ పండుగ సంబరాలు

## - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత జననేత దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలోని కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం హెూలీ పండుగ సంబరాలను రంగురంగులతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతికి , సౌ భ్రాతృత్వానికి, హెూలీ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక అన్నా తమ్ముళ్లంటూ అనుబంధాలు బంధుత్వాలకు బలాన్ని చేకూరుస్తున్నదని ఈ రంగుల పండుగ అందరి జీవితాలను సప్త వర్ణ శోభితం చేయాలని బంధుమిత్రులు, ప్రజలకుహెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు






# ఘనంగా సేంట్ ఆంథోనీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్

## అలరించిన చిన్నారుల డ్రామాలు, డాన్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

**గండిపేట్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గ నగర్ కాలనీలోని సేంట్ అంథోని గ్రూప్స్ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాం డెంట్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా కొనసగాయి. సెంట్ అంథోని సిబిఎస్ఈ పాఠశాల నర్సరీ నుంచి 5క్లాస్ వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్యం, మైకేల్ జాక్సన్ డాన్స్ తదితర నృత్యాలతో పాటు, గ్రాడ్యేయేషన్ విద్యార్థుల తల్లిదండ్రులను అమితంగా ఆకట్టుకున్నాయి. అలాగే సెంట్ అంథోని ఎస్ఎస్ సి




విద్యార్థులు సైతం సైనికుల వేశాధారణ, పలురకాల నూత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నృత్యాలు అనేక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కిరణ్ సారథ్యంలో పాఠశాలల టీచర్స్ విద్యార్థులకు సుమారు 25 రోజులుగా శ్రమించి విద్యార్థులకు నేర్పించారు.





# కళ్యాణం..కమనీయం శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం...

### కల్యాణంలో పాల్గొన్న మోత్కూరు మార్కెట్ చైర్మెన్ నూనేముంతల విమల , వెంకటేశ్వర్లు దంపతులు

**మోత్కూరు, మార్చి 14 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం శుక్రవారం తెల్లవారుజామున ఆలయ ఆలయ ఆవరణంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా కమదహనం అనంతరం హెూలీ రోజున పార్వతీ సమేతుడైన శ్రీ రామలింగేశ్వరున్ని భక్తులు పల్లకీలో మోస్తూ పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా కోలాట బృందం, భజన భక్తుల ఆటపాటలతో స్వామి వారి ఊరేగింపు జరగగా ప్రజలు తమ ఇంటి ముందుకు వచ్చి స్వామి వారికి మంగహారతులు పట్టి టెంకాయలు కొట్టి పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండపంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 70 మంది దంపతులు పూజలలో పాల్గొన్నారు. మార్కెట్ చైర్మన్ నూనేముంతల విమల వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి తమ దైవభక్తిని చాటుకున్నారు. పార్వతీదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలు పెట్టి, తలాంబ్రాలు,ఒడి బియ్యాన్ని పోశారు ఆలయ ప్రాంగణంలో భక్తులు ఓంశివ..ఓంశివ అంటూ.. శివ నామస్మరణ మార్మోగింది. భక్తులు భారీగా తరలివచ్చి కల్యాణోత్స వాన్ని తిలకించారు.పూజారులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ, హరిబాబు శర్మ, రామలింగం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా రామ లింగేశ్వర పార్వతిదేవి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం కోసం మార్కెట్ కమిటీ ఛైర్మన్ నూనే ముంతల విమల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, దేవినేని అరవిందరాయుడు, మెట్టు గణేష్‌తో పాటు పలువురు భక్తులు పుస్తె మట్టెలు చేయించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నూనేముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బుర్ర యాదయ్య, ఆలయ కమిటి సభ్యులు బయ్యని రాజు, బీసు యాదగిరి, పట్టూరి అంజయ్య, మర్రి ఆనందం, పల్లెర్ల వెంకన్న, ఉయ్యాల అంజయ్య, పట్టూరి శివ, మొరిగాల రాజయ్య, సుధగాని క్రిష్టయ్య, గుండు శ్రీను నేత మందుల సురేష్, దేవినేని అరవింద రాయుడు, పోలోజు శేఖర చారి, బందెల రవి, జంగ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి



## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ వైఎస్ ఎంపీపీ బద్దుల ఉమారమేష్

**రామన్నపేట, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మండలంలోని భోగారం గ్రామంలో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ అధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అందరూ కలిసి మర్యాదపూర్వకంగా హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ మెంబర్ మాజీ గోగు వెంకటరమణ, మెట్టు మధు యాదవ్, చిరగొని సాయి, గోగు మహేష్ యాదవ్, బొడ్డుపల్లి నవీన్, నేరటి శివమణి, గోగు సాయి, కనుకు గణేష్, మెట్టు మనోహర్, మేడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యానికి గురైన బాల్య మిత్రునికి భరోసా కల్పించిన స్నేహితులు

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):** గుండాల మండలం రామారం గ్రామానికి చెందిన 1987-88 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రుడైన మల్లెపాక సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ తన అత్తగారి ఊరైన మోత్కూరు మున్సిపాలిటీ పరిధి లోని ఆరెగూడెం గ్రామంలో గత కొద్దిరోజుల నుంచి ఉంటున్నారు.ఈ విషయాన్ని బాధిత మిత్రుడు ఇటీవల తమ మిత్రులకు తెలియపర్చగా ఆ బ్యాచ్‌మిత్రులు శుక్రవారం నాడు సాయి లును పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారు సేకరించిన రూ..47000 ఆర్థిక సహాయంను సాయిలుకు అందించారు. తన వైద్య ఖర్చులకు సహకరించిన బాల్యమిత్రులకు సాయిలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు మహ్మద్ రఫీ, లింగంపల్లి రఘువర్ధన్ రావు, పురుగుల సమ్మయ్య, బుషిగంపల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగులో బొడ్రాయి వేడుకలు

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఆ గ్రామంలో భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.మొదటి రోజు హెూమాలు చేయాల్సి ఉండగా ఆ గ్రామంలో ఒక వ్యక్తి ఉదయం అకాల మరణించారు. సాయంత్రం అంత్యక్రియలు పూర్తి అయ్యాక హెూమాలు చేయకుండా పూజలు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.శుక్రవారం నాడు హెూమాలు



చేయవల్సిన కార్యక్రమం అర్చకులు భాస్కరబట్ల శివానంద శర్మ సూచన మేరకు శనివారం వాయిదా వేసినట్లు గ్రామస్థులు తెలిపారు.




# మోత్కూరులో హెూళీ సంబరాలు

**మోత్కూరు,మార్చి 14(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 75 ఏళ్ల చరిత్ర నుంచి హెూళీ పండుగను చిన్నా, పెద్దా లేకుండా ఆనందంగా వావి వరుసలు లేకుండా మోదుగు పువ్వు"ను దంచి వాటిని వచ్చే రసాయనంతో పాటు పసుపు, కుంకుమ కలిపి నీళ్ల బాటిల్ లతో హెూళీ సంబరాల్లో మునిగి పోయేవారు. కాలం మారుతున్న కొద్ది ఈ సంప్రదాయాన్ని మరిచి పోయి మార్కెట్ లభిస్తున్న రంగు, రంగు రసాయనాలతో హెూళీ అందాన్ని, ఆరోగ్యాన్ని మలినం చేస్తుంది.ఈ రంగులతో కంటి సమస్యలు, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి..

మానవ జీవనానికి ఒక రకంగా ప్రమాదం తెలిసిన హెూళీ పండుగలో ఇటువంటి సహజమే తప్పదని అంటున్నారు ప్రజలు.. హెూళీ సంబరాలు మోత్కూరు పట్టణం తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో చిన్నా, పెద్ద లేకుండా పురుగులు, మహిళలు, యువత, చిన్నారులు హెూళీ సంబ రాలను వివిధ రకాలుగా రంగులు ముఖంపై పూసుకొని హెూళీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## కన్నుల పండువగ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 14(వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం కమనీయంగా జరిగింది . ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి, వేద పండితుల మంత్రో చ్చరణలతో స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయంలో ఆరాధన,హెూమం, బలి హరణం, నివేదన హారతి, తీర్థ ప్రసాద వినియోగం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడక వెంకటేష్ , పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,మాజీ ఇంచార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్, ఆలయ చైర్మన్ అంకం వినోద్ , ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్,ఏశాల మురళి, కూరపాటి బాబు,నాగయ్య,



సుభాష్,బాలాజీ,ముత్యాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు .

## చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నాం హెూలీ పండుగ

### మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**భువనగిరి, మార్చి 14(వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో హెూలీ పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరి జీవితాలలో



హెూలీ పండుగ సంతోషం సంబరమనే సప్తవర్ణాలతో నిండిన ఇంద్రధనస్సు రంగులు పులుముముకోవాలని ప్రజలందరికీ పాడిపంటలు ఆయురారోగ్యాలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరడం జరిగింది హెూలీ పండుగ సందర్భంగా ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ ఎలాంటి అవంతరాలు లేకుండా జాగ్రత్తగా హెూలీ పండుగ జరుపుకోవాలని అంతేకాక హెూలీ పండుగ సందర్భంగా యువత వేగంగా బైకులు నడపడం విన్యాసాలు చేయడం వంటివి చేయకుండా ఇంటి వద్దనే స్నేహితులతో కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా హెూలీ పండుగ జరుపుకోవాలని కోరడం జరిగింది కర్కల సుదర్శన్ బర్రె మహేందర్ బర్రె నరేందర్ గోపే బాబు రాము దర్గాయి గణేష్ దాసరి మధు నరేష్ రాజు ప్రవీణ్ సాయి బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో ఘనంగా హెూళీ వేడుకలు

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో శుక్ర వారం నాడు హెూళీ పండుగ వేడుకలను విద్యార్థులంతా కలిసి రంగు రంగులతో పూసుకొని ఘనంగా జరుపుకున్నారు.








# ముత్తిరెడ్డిగూడెంలో క్షుద్ర పూజల కలకలం

- గ్రామంలోని అయ్యప్ప టెంట్ హౌజ్ ఆవరణలో అరెంజ్ రంగు బట్టలో పసుపు, కొబ్బరికాయ,నిమ్మకాయలు వేసిన వైనం
- ఒక పేపర్‌లో నేనే చేసాను అని ఓ వ్యక్తి పేరు రాయడంతో ఘటనపై చర్చ

**మోటకొండూరు,మార్చి 14(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తి రెడ్డి గూడెం గ్రామంలో అయ్యప్ప టెంట్ హౌజ్ ఆవరణలో శుక్రవారం క్షుద్ర పూజల కలకలం రేగింది, గుర్తు తెలియని వ్యక్తి ఒక ఎర్ర బట్ట లో పసుపు,ఉల్లిపాయ,ఎల్లిగడ్డ, కాటన్, అగరు బత్తి లాంటి పదార్థాలు ఒక మూటలో కట్టి టెంట్ హౌజ్ ముందూ వేసి వెళ్ళిపోయారు.విషయం గమనించిన టెంట్ హౌజ్ యజమాని వెంకన్న వెళ్లి చూడగా ఒక ఆరెంజ్ కలర్ బట్టలో ఏల్లిగడ్డ,అగర్ బత్తి,పసుపు,ఒక పేపర్, పత్తి ఉన్నాయి,వెంటనే అతడు స్థానికులకు, పోలీసు వారికి సమాచారం అందించాడు,అయితే ఈ ఘటన సుమారుగా శుక్రవారం 3 నుండి 4 గంటల మధ్యన జరిగివుంటుందని స్థానికులు తెలుపగా అంతకు ముందు ఉదయం 9 గంటల సమయంలో టెంట్ హౌజ్ పక్కన ఇంటి ముందూ ఒక కొబ్బరికాయ,నిమ్మకాయలు పసుపు కుంకుమ వేసి వదిలి వెళ్ళారు.అధి జరిగిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన జరగడంతో అందరు ఆశ్చర్య పోతున్నారు .అలాగే రెండు రోజుల ముందు టెంట్ ముందు నిమ్మకాయలు కూడా వేసి వెళ్లారని, తరువాతా టెంట్ హౌజ్ లో రెండు టెంట్ లు మరియు ఒక ఫర్నిచర్ తగలబడి పోయాయని టెంట్ హౌజ్ యజమాని గాధగాని వెంకన్న మీడియాకు తెలిపారు.అయితె ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తి ఒక పేపర్ పై ఒక పేరు రాసి నేనే కావాలని చేశాను అని రాయడంతో ఇంకా ఘటన చర్చ కు దారి తీసింది.పేపర్ లో ఉన్న పెరు ఉన్న వ్యక్తి గ్రామస్థుడే కావడంతో గ్రామస్తులు అతన్ని పిలిచి అడగ్గా నాకు ఏమీ తెలియదని చెప్పడంతో ఎవరో కావాలని విషయాన్ని దారి తప్పించడానికి అల చేశారా లేదా నిజం ఎంటి అని పోలీసు విచారణలో తేల్చాల్సి ఉంది.పేపర్ లో పెరు ఉన్న వ్యక్తికి అస్సలు రాయడం కూడా రాదని అతని కుటుంబ సభ్యులు మిడియా కు తెలిపారు .ఇవన్నీ పరిణామాలు బట్టి చూస్తే ఇదంతా ఎవరో కావాలని చేశారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై ఉపేందర్ యాదవ్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ,దర్యాప్తు చెసి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



## మూడ నమ్మకాలు ఎవ్వరూ నమ్మొద్దు, భయభ్రాంతులకు గురి కావోద్దు

ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ఘటన స్థలానికి మూడ నమ్మకాలు నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు చేరుకొని2 అక్కడి పరుస్థితులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్సు ఇంత అభివృద్ధి చెంతుతున్న కాలంలో కూడా ఇలాంటి నమ్మకాలు నమ్మి బయపడ వద్దని అన్నారు.అందులో పెట్టిన పదార్థాలు ఏల్లిగడ్డ,పసుపు,బట్ట, అగరుబత్తి, కొబ్బరికాయలు,నిమ్మకాయలు ఇవన్నీ రోజు మనం ఇంట్లో వాడే పదార్థాలే అని వాటికి ఎలాంటి మహిమలు,శక్తులు ఉండవని అన్నారు.ఇలాంటి ఘటనలతో ఎవ్వరూ బయపడవద్దు అని మూడ నమ్మాకాలను ప్రోత్స హించవద్దని తెలిపారు.ఇలాంటివి ఎవరో కావాలని ఆకతాయిలు చేస్తూ ఉంటారని అన్నారు.దానికి కారణాలు ఏదైనా కానీ ప్రజలు ఇలాంటి నమ్మకాలని పూర్తిగా నమ్మడం మానేస్తే వారి ఆటలు సాగవని తెలిపారు.

**- గుర్రాల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి**
**మూడ నమ్మకాలు నిర్మూలన సంఘం**



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 14-03-2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 29,93,218/-**

**శ్రీ స్వామి వారికి 1080 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 54,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,58,800/- |
| కైంకర్యములు | - | 1,100/- |
| సుప్రభాతం. | - | 7,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,06,900/- |
| వ్రతాలు | - | 1,30,400/- |
| వాహన పూజలు | - | 9,700/- |
| VIP దర్శనం | - | 4,50,000/- |
| ప్రచారశాఖ | - | 11,700/- |
| పాతగుట్ట | - | 29,290/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,20,870/- |
| యాదఋషి నిలయం | - | 64,160/- |
| సువర్ణ పుష్పార్చన | - | 92,316/- |
| శివాలయం | - | 13,850/- |
| శాశ్వత పూజలు. | - | 35,000/- |
| పుష్కరణి | - | 1,250/- |
| ప్రసాదవిక్రయం | - | 11,78,890/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 25,421/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | Nill/- |
| ఇతరములు | - | 1571/- |











## ఎం.బి.బి.ఎస్ సీటు సాధించిన బాల్య మిత్రునికి కుమార్తెకు ఆర్థిక సహాయం

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబమైన మేడిగ రవి కుమార్తె హారిక"కు ఇటీవల అసిపాబాద్ లో ఎం.బి.బి.ఎస్ ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించింది. ఎం.బి.బి.ఎస్ చదువుల ఖర్చుల నిమిత్తం కొరకు తన 1987-88 సం.. ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రులకు తెలియపర్చగా ఆయన బాల్య మిత్రులు తమ ఎస్.ఎస్ సి బ్యాచ్ మిత్రుల ధ్వారా సేకరించిన 60,000 రూ.. శుక్రవారం అందజేశారు. తన కుమార్తె ఆర్థిక సహాయం అందించిన మిత్రులకు రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.సి బాల్యమిత్రులు మహ్మద్ రఫీ, చిలుకమర్రి బాబు చారి, పురుగుల సమ్మయ్య, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ మృతదేహానికి భా.జ.పా నివాళి

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన బా.జ.పా.మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్ మాతృమూర్తి యాదమ్మ అకాల మృతి చెందటం పట్ల ఆ.పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంరయ్య



సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బా.జ.పా.జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, కూరాకుల వెంకన్న మల్లేశం ఉన్నారు.

## హెూలీ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు (ఎం), మార్చి 14(వార్త వేదిక సూర్య):**
హెూలీ వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాలు సంబరాలు నింపాలని కోరుకుంటూ అందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,ప్రధాన కార్య దర్శి కందడి అనంతరెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మాజీ ఎమ్ పి టీ సీ దిగోజు నర్సింహా చారి,బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టేకొల హన్మంతు గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశంగౌడ్ ,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,ఏద్దు వెంకటేష్, నాగం మధురెడ్డి,బొబ్బల అంజి రెడ్డి, రంగ స్వామి గౌడ్ వీరసారపు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గట్టుప్పలలో ఘనంగా హెులీ వేడుకలు

**గట్టుప్పల, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలో ఘనంగా హెులీ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు పలు పలు కాలనిలో యువతి యువకులు చిన్నారులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో స్నేహితులకు హెులీ శుభాకాంక్షలు తెలియజెస్తూ రకరకాల రంగులతో ఉదయం నుండి సాయంత్రం వరకు హెులీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు కలిసి మెలిసి హెులీ జరుపుకోవలని పలువురు తెలిపారు హెులీ వేడుకల్లో పిషికే రాంబాబు చెరుపల్లి కృష్ణ .నారని జగన్ .మిర్యాల పురుషోత్తం. చేరుపల్లి రమేష్. నారని శ్రీను . కర్నాటి



రవీందర్. భాస్కర్. బోయపెల్లి రమేష్. పున్న రామకృష్ణ. కర్నాటి మురళి తదితరులు పాల్గొన్నారు

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు బిల్యా నాయక్ తండాలో హెూలీ సంబరాల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శు



క్రవారం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, పెద్ద మతం, కులం తేడా లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే పండుగ హెూలీ పండుగ అని అన్నారు .ప్రజ లందరూ హెూలీ పండుగ సందర్భంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, నాయకులు దేవరుప్పల ఐలయ్య, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రాజారాం నాయక్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పనగట్ల సుదర్శన్, వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, పట్టు నాయక్, డొంకని వెంకటేష్, నిఖిల్ గౌడ్, పాంగల బాల కృష్ణ, ఎరుకల వెంకటేష్ గౌడ్, సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్యకర్త సమక్షంలో హెూలీ వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్,మార్చి 14(వార్త వేదిక సూర్య):**
అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హెూళి రంగుల పండుగ ఇస్తుంది అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.
వేలాది ప్రజల మధ్యన్న అంబరమంటిన వేడుకలో పాల్గొన్న వీరేశం. హెూళి పండుగను పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిదులు, నాయకులకు, అభిమానులకు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయలకు అతీతంగా వచ్చిన ప్రతి ఒక్కరికి హెూళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం.
గడిచిన సంవత్సరాల్లో ప్రతి సారి హెూళి పండగకు నాపై కేసు ఉండేది, నేడు వాటన్నిటిని చేదిస్తూ స్వేచ్ఛగా హెూళి ఆడుకున్నాం అని అన్నారు.ప్రజా పాలన వచ్చిన తర్వాత స్వేచ్ఛ వాయులో ప్రతీ పండగ జరుటుకున్నాం... సంప్రదాయ హెూళిని కాపాడుకుందాం. తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉంటానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో కక్ష సాధింపు చర్యలకు లేవు రాజకీయ విమర్శలై తప్ప వ్యక్తిగత విమర్శలు ఉండవని అన్నారు.గత పాలనలో ప్రభుత్వ కార్యాలయాలు ధ్వంసం చేశారు జిల్లాలోనే ఆదర్శంగా మున్సిపాలిటీ గా నకిరేకల్. చిట్యాల ను తీర్చిదిద్దుతాం అని అన్నారు. త్వరలో అయిటిపాముల లిఫ్ట్ పంపు హౌజ్ పనులను నిర్మాణం ప్రారంభిస్తాం బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు ద్వసం చేశారు అని అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా 20 లక్షల కోట్ల ఆదాయం 1000 బి.ఆర్. స్ నాయకుల చేతిలో ఉండేది అన్నారు.



## జిల్లా ప్రజలందరూ సుఖ, సంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
హెూలీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ,ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే హెూలీ ,దీపావళి లాంటి అన్ని పండగలను కుటుంబ



సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిపి నిర్వహించు కోవడంలో ఆనందం ఉంటుందని అన్నారు. ఈ హెూలీ పండుగ జిల్లా ప్రజలకు సుఖ సంతోషాలను కలిగించాలని, అలాగే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో పాటు , జిల్లా కలెక్టర్ భర్త ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, ఎస్పీ కుటుంబ సభ్యులు, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుడు మృతి నివాళులర్పించిన నేతలు

**రామన్నపేట,మార్చి 14(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్స్ సలిగంజి నరసింహ ఆకస్మిక మృతి చెందడంతో గోపరాజు పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, సీనియర్ నాయకులు పాలకూర్ల మల్లేశం, పులగూర్ల లింగారెడ్డి, కీసర్ల భరత్ రెడ్డి,చిల్లర స్వామి, ఏనుగుల రాములు, గాజుల రాజయ్య, వల్లమల్ల బిక్షపతి, ఊదరి దశరథ, రుద్రపల్లి యాదయ్య, సలిగంజి బిక్షపతి, సలిగంజి రామ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దండు మల్కాపురం గ్రామంలో ఘనంగా హెూళీ వేడుకలు

### ఒకరినొకరికి రంగులు చల్లి హెుళి శుభాకాంక్షలు తెలిపిన దేప శ్యాంసుందర్ ముదిరాజ్

**చౌటుప్పల్, మార్చి 14(వార్త వేదిక సూర్య):**హెూలీ పండుగ శుభా సందర్భంగా గ్రామం లోని నాయకులు యువకలతో హెూలీ సంబారాలు నిర్వహించిన మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ గ్రామ మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి గారికి మరియు అంబేద్కర్ యువజన







సంఘం అధ్యక్షులు సుక్క రవిందర్ గారికి మరియు మాజీ రామలింగెశ్వర స్వామి దేవల చైర్మన్ కలగోని శ్రీదర్ గౌడ్ గారికి రంగుల చల్లి హెుళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్, ఈడ్దుల మహేందర్,యాదవ్ పల్లకాడు దర్శన్ గౌడ్,కంచర్ల మదుసుదన్ రెడ్డి,దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి,పక్కిరు వంశీదర్ రెడ్డి చిట్టంపల్లి మహేందర్,నెళ్ళికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ డివిజన్‌లో ఘనంగా హెూలి సంబరాలు

**సికింద్రాబాద్, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
మన్సూరాబాద్ డివిజన్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డితో కలిసి పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం పలువురు నేతలతో కలిసి హెూలి పండుగ సంబరాలు నిర్వహించారు. అనంతరం ఒకరి పై ఒకరు రంగులు చల్లు కుంటూ హెూలి శుభాకాంక్షలు తెలుపుతూ కేరింతలు కొడుతూ ఆడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శుక్రవారం మీడియాతో మాట్లా




డుతూ ఈ పండుగ ద్వారా అందరిలో స్నేహభావం ఐక్యత, అనురాగాన్ని పెంపొందించుకోవడం మా లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికపురగిరి క్షత్రియ పెరికకుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బొలిశెట్టి సతీష్, ప్రధాన కార్యదర్శి రామినేని భూలోకరావు, అసోసియేట్ అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), సలహాదరుడు రామినేని రవీం దర్, యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి ఇండ్ల వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి మృతి

**చౌటుప్పల్, మార్చి 14(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ పార్కు రోడ్డులో జరిగిన ప్రమాదంలో పార్కులో మేస్త్రీగా పని చేసే చెంచల అశోక్ (48) తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ గౌరెల్లి గ్రామానికి చెందిన అశోక్ గత ఎనిమిది సంవత్సరాలుగా తన కుటుంబంతో పాటు మజీద్ పూర్ గ్రామంలో నివసిస్తూ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో మేస్త్రి గా పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం పని ముగించుకుని బైక్ పై తానుంటున్న మజీద్ పూర్‌కు వెళ్తుండగా పార్కు రోడ్డులోనే తన బైక్ అదుపుతప్పి కింద పడిపోగా తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించినట్లుగా మృతుని సోదరుడు చెంచల రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ తెలిపారు.






## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నివాసంలో ఆనందోత్సవాల మధ్యన హెూలీ పండుగ

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
హెూలీ పండుగ సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నివాసంలో ఆనందోత్సాహాల మధ్యన హెూలీ పండుగ జరుపుకున్నారు. పలువురు నాయకులు కంచర్ల నివాసానికి చేరుకొని రంగులు గులాలు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ హెూలీ పండుగ వేడుకలలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, సింగం రామ్మోహన్ రావుల శ్రీనివాసరెడ్డి, మారగోని గణేష్, కౌకూరి వీరాచారి,వజ్జ శ్రీనివాస్ లతోపాటు పలువురు నాయకులు పట్టణ ప్రముఖులు,కంచర్లను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

## దొడ్డి కొమురయ్య భవన్‌లో హెూలీ సంబరాలు

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
కులమతాలకతీతంగా ప్రకృతిని ఆరాధించే సంస్కృతిలో భాగంగా హెూలీ సంబరాలు జరుపుకుంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు

శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు చల్లుకొని, పాటలు పాడుతూ డాన్సులు వేస్తూ ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వినుమయ, విష సంస్కృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల సంబంధాలు వ్యాపార సంబంధాలుగా మారుతూ మానవ విలువలు కోల్పోతున్న ఈ సందర్భంలో అందరూ ఆనందంగా కుల



మతాలకతీతంగా పకృతిని ప్రేమిస్తూ జరుపుతున్న రంగుల పండుగ అని అన్నారు

ఈ సంబరాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ , పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, సలివోజు సైదాచారి, ఉడుగుండ్ల రామకృష్ణ, రవి, బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జగిదిష్ రెడ్డిని సస్పెషన్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం

**- కేతావత్ రవీంద్ర నాయక్**



**సూర్యాపేట, మార్చి 14,(వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి సూర్యాపేట శాసనసభ్యులు గారిని అసెంబ్లీ సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం
స్పీకర్ గారు పూర్తిగా రేవంతరెడ్డి అడుగుజాడల్లో ఉండడం బాధాకరం 420 హామీ వేమయింది వెప్పుడు కే. సి. ర్ గారిని తిట్టడం తప్ప ప్రజాపాలన వేవిదంగా కొంసాగుతుంది అని సోయిలేని ప్రభుత్వం భారతదేశంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం రేవంతరెడ్డి ప్రభుత్వం జగదీష్ రెడ్డి గారు సూర్యాపేట జిల్లా వ్యవసాయ రైతు గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డి కి ఏమైంది రాష్టం లో రైతు బడ్జెట్ కదా అప్పుడే స్పీకర్ సస్పెషన్ చేయడం వెంది దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేతావత్ రవీందరనాయక్

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

**దేవరకొండ, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చిన్నారులు మహిళలు అసోసియేషన్ సభ్యులు రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తూ ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ హెూలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని, కులమతా చిన్న



పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా చేసుకునే గొప్ప పండుగని, ఈ పండుగ వసంత రుతుకి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుందని, పూర్వం హిరణ్య కశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు అతడు తన కుమారుడైన ప్రహ్లాదుడిని విష్ణువుని పూజించకుండా అడ్డుకోవాలని చూశాడు. చెల్లెలు కూలికకు అగ్ని కూడా ఏమి చేయలేని వరం ఉంది. దాంతో హిరణ్యకశిపుడు హెూలికను ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకొని మంటల్లో కూర్చోమని చెప్పాడు కానీ వీధి వక్రరించింది. హెూలిక మంటల్లో కాలిపోయింది. ప్రహ్లాదుడిని విష్ణువు కాపాడాడు ఈ సంఘటనే చెడుపై మంచి గెలిచినందుకు గుర్తుగా హెూలీ పండుగ జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి అన్నారు అనంతరం హెూలీ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# 16న తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సారధ్యంలోనే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి,**

**ఎస్సీ వర్గీకరణ ,బీసీ కులగణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ**

**సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.**

**రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, చెవిటి వెంకన్న యాదవ్**

**నల్లగొండ, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
ఈనెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో సాయంత్రం మూడు గంటలకు జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ ,బీసీ కుల గణనలను చేయడంలో గత ప్రభుత్వాలు విఫలం అయ్యాయని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రెండింటిని విజయవంతంగా అమలు చేసిందని అందుకే కృతజ్ఞతాపూర్వకంగా ఏర్పాటు చేసిన ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు .రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు



చేస్తూ ముందుకు సాగుతుందని గత ప్రభుత్వం చేసిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ పథకాలను అమలు చేస్తూ ప్రజా మనలను పొందుతుందని అన్నారు .ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందున్నదని అన్నారు .బీసీలకు అన్యాయం జరగకుండా బీసీ కులగణను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బీసీ పక్షపాతిగా వ్యవహారించిందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని రంగాల్లో న్యాయం చేకూరిందని చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు .తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే మందుల సామేల్ సారధ్యంలో సుమారు 1400 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు .ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేతిరెడ్డి ఆనకట్టల మరమ్మతు అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల సౌకర్యం మండలాల్లోని గ్రామాల మధ్య లింకు రోడ్ల సౌకర్యం తో పాటు మౌలిక వసతుల కల్పనలో ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనుకబడిందని నేడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సారాజ్యంలో అభివృద్ధి చురుకుగా కొనసాగుతుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు .ఈనెల 16న జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,మాజీ మంత్రి వర్యులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి, భువనగిరి నలగొండ పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి ,రఘువీర్ రెడ్డి లు,చీఫ్ విప్ అవిలయ్య యాదవ్, లతోపాటు ఎస్సీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు సభను దిగ్విజయం చేయడానికి కృషి చేయాలని కోరారు.రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఏకవచన సంబోధనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డి సి సి బి మెంబర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, నాగారం మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్ ,తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఆకుల బుచ్చిబాబు ,దాసరి శ్రీను, మల్లెపాక రామచంద్రు ,నాగయ్య లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం

- **కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్**
- **జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్.**
- **కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది.**
- **అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం.**
- **జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా.**
- **దేవరకొండలో కాంగ్రెస్ నిరంకుశ విధానాలపై మండిపడ్డ బీఆర్ఎస్ శ్రేణులు, రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం**

**దేవరకొండ, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పిలుపు మేరకు నిన్న జరిగిన అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ జారీ చేసిన తప్పును తీవ్రంగా ఖండిస్తూ దేవరకొండ పట్టణంలో ధర్నా నిర్వహించి, అనంతరం సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని అన్నారు.ప్రజా పాలన పేరుతో చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఖండించాలని అన్నారు.రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం జగదీశ్



రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అని అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే అని అన్నారు.జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని అయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా అని అన్నారు.జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు అలా మీరు భావిస్తే రికార్డులను చూపించాలని,సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్పు చేయకపోయినా సభలో క్షమాపణ చెప్తామని కూడా చెప్పాము. పథకం ప్రకారం ముందే అనుకొని బీఆర్ఎస్ సభ్యుని సస్పెండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు.స్పీకర్ పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా ఏక వచనం వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గం. రాహుల్ గాంధీ మీరు చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ ఇదేనా ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రశ్నించే వారిని పగబట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నది.

**ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో మంత్రి శ్రీధర్ బాబు యాక్షన్ నడుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్ నాయక్, కేతావత్ రవీందర్, యువ జన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి, హరితసేన దేవరకొండ మండల,పట్టణ అధ్యక్షులు మైనంపల్లి ప్రవీణ్, ఎస్.కె .జామిర్ బాబా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా,గండురి లక్ష్మణ్,బాబా,పులిజాల జానీ,పిల్లి పరమేష్,పంది హరికృష్ణ, గుండాల వెంకట్,వాడిత్య గణేష్,రమావత్ గోపి,శ్రీను, జాఫర్, శోభన్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సాంప్రదాయంలో అత్యంత ప్రత్యేకమైనది హెూలీ పండుగ

**హెూలీ పండుగ మత ,భేద భావాలను దాటి అందరిని ఒకటిగా చేర్చే ఒక అద్భుతమైన పర్వదినం.**

**హెూలీ పండుగను ఐక్యత ప్రేమ హర్షోల్లాసంగా జరుపుకుందాం.**

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి.**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 14,(వార్త వేదిక సూర్య):**
భారతీయ ప్రజలు సంప్రదాయాల్లో అత్యంత ప్రత్యేకమైన హెూలీ పండుగ ఈ నాడు దేశవ్యాప్తంగా హర్షాతిరేకంగా జరుపుకోనున్నారని ,రంగుల పండుగగా పేరుగాంచిన హెూలీ, ప్రేమ, ఐక్యత, సౌహార్ధానికి ప్రతీకగా నిలుస్తుందని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండ మేకల అభినవ్ స్టేడియం వద్ద మహిళాలు అంతా కల్సి ఎంతో



ఆనందంగా పరస్పరరంగులు చలుకొని అట పాటలతో హెూలీ వేడుకలు శుక్రవారం జరుపుకొన్నారు.
హెూలీ వేడుకలు సాధారణంగా రెండు రోజుల పాటు జరుగుతాయి. తొలి రోజు హెూలిక దహనం నిర్వహించి, మరుసటి రోజు ధూలెండీ లేదా రంగుల హెూలీ నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు పరస్పరం రంగులు చల్లుకుంటూ స్నేహాన్ని, ఆప్యాయతను వ్యక్తపరిచారని తెలియజేశారు.

"హెూలీ పండుగ మత, భేదభావాలను దాటి అందర్నీ ఒక్కటిగా చేర్చే ఒక అద్భుతమైన పర్వదినం. ఈ వేడుకలను సురక్షితంగా, ప్రేమతో జరుపుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఈ పండుగ మరింత ఆనందం, శాంతి, సంతోషాన్ని తేవాలని ఆకాంక్షిస్తూ, హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి, బోల్లేపల్లి మంజుల, చిన్నపక మంజుల, కొండకింది సరితా, కంచర్ల మంజుల, కంచెర్ల అనిత, అజిత, సౌభాగ్య, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు

**దేవరకొండ, మార్చి14,(వార్త వేదిక సూర్య):**
కొండమల్లెపల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈయొక్క సంబరాలలో కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఐ ముత్యాల రామూర్తి మాజీ జెడ్పిటిసి సలదారులు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ వ్యాప్తంగా చాలా అహ్లద కరంగా యొక్క హెూలీ పండుగ సంబరాలను జరుపుకుంటారు. కొండమల్లేపల్లి చుట్టుపక్క ప్రాంత ప్రజలు కూడా యొక్క హెూలీ సంబరాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ప్రశాంత వాతావరణంలో తమ తమ కుటుంబాలతో సంతోషంగా హెూలీ సంబరాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వాళ్లు అన్నారు. అదేవిధంగా మద్యం సేవించి బైక్ డ్రైవింగ్లు చేయవద్దని ఏలాంటి అనుకోని సంఘటనలు జరుగుతే తమ కుటుంబం శోకసముద్రంలో మునుగుతారని వాళ్ళు సూచించారు. యువకులందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఈ యొక్క హెూలీ సంబరాలు జరుపుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూర్ వేమెన్ రెడ్డి. ఉప సర్పంచ్ గంధం సురేష్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్. ఎలిమినేటి సాయి. సంఘపు మురళి.రాజు.సతీష్ మని, దండు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, మార్చి 14,(వార్త వేదిక సూర్య):** హెూలీ పండుగ సందర్భంగా మిత్రులందరికీ దేవరకొండ నియోజకవర్గ సోదర సోదరిమనులకు హెూలీ శుభాకాంక్షలు అందరు సుఖ సంతోషాలతో హెూలీ జరుపుకోవాలని కోరుకుంటున్నాను అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ దూదిపాల వేణుధార్ రెడ్డి డాక్టర్ విజయ్ కుమార్ , డాక్టర్ మోతిలాల్ , దువ్వ వెంకటేష్, నక్క వెంకటేష్, సయ్యద్ మొయిన్ పాషా. తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## హెూలీ వేడుకల్లో పాల్గొన్న నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి

**ఔట్ డోర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ టీం**

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలో హెూలీ వేడుకల్లో స్థానిక డిఎస్పి కొలను శివరాం రెడ్డి పాల్గొన్నారు. అవుట్ డోర్ స్టేడియం వాకర్స్ టీం ఆధ్వర్యంలో డీఎస్పీ శివరాం రెడ్డికి రంగులు పూసి హెూలీ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. హెూలీ వేడుకలను నల్లగొండ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ టీం లీడర్ కృష్ణ, డాక్టర్ చందు,, పాలడుగు నాగార్జున,, గట్టు కృష్ణారెడ్డి,, రామదుర్గారెడ్డి,, అల్లి సుభాష్ యాదవ్,,




ప్రభాకర్ రెడ్డి,, నాగరాజు, వెంకటేశ్వర్లు,, శ్రీను,, శేఖర్, పెరిపి ప్రభాకర్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి పనులు సాధ్యం

**మోత్కూరు, మార్చి 14(వార్త వేదిక సూర్య):** అడ్డగుడూరు మండలంలోని మానాయి కుంట గ్రామం ఎక్స్ రోడ్డు నుండి వలిగొండ జాతీయ రహదారి ( 9కె.ఎం) వరకు సి.ఆర్.ఆర్మ్ నిధులతో 9 వేల కోట్లతో బి.టి.రోడ్డును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శు



క్రవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గత 10 సం. రాలు పనిచేసిన బి.ఆర్.ఎస్ హయాంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉండేదని కాంగ్రెస్ పార్టీ వచ్చి 15 నెలలలో అనేక సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ రోడ్ల ను అభివృద్ధి చేసే దిశగా ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి బొమ్మగాని అంజమ్మ, పాశం సత్యనారాయణ, మేడబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హెూలీ సంబరాలు..

### మహిళలు, చిన్నారితో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 14(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్, నాగార్జున కాలనీలో నియోజకవర్గానికి చెందిన మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు హెూలీ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి నివాసానికి విచ్చేసి కిషన్ రెడ్డికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకంక్షలు తెలిపారు... చిన్నారులు మహిళలు తీన్మార్ డ్యాన్సులు వేస్తూ కేరింతలతో ఆనందోత్సవాల మధ్య హెూలీ





వేడుకలు జరుపుకొని ప్రతి ఒక్కరి జీవితాల్లో రంగుల మాయం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ముక్క మల్ల వెంకన్న, నారి నరసింహ, , మల్లేష్, శంకర్,కంచర్ల శ్రవణ్ గౌడ్,కొండాపురం అరుణ్, సాయి,సన్ని మహిళలు,కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.





యాదగిరిగుట్టలో శ్రీ స్వామి వారి ఆలయం నందు హెూలీ సేవ..











# అంబరాన్నంటిన హెూలీ సంబరాలు

**చౌటుప్పల్, మార్చి 14(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్న, పెద్ద, స్త్రీ, పురుషులు తేడా లేకుండా అందరూ సంతోషంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు



జరుపుకున్నారు. దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఉట్లు కొట్టే కార్యక్రమంలో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించి ఉట్ల కార్యక్రమం నిర్వహించారు అందులో గెలుపొందిన యువకులకు 500 రూపాయలు నగదు బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో పాజి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు పోటీపడి ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో విజేతలైన యువకులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. హెూలీ



వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు అధికారులు, పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.








## సంపదలోనూ వరుణ్ ‘చక్రవర్తి’నే!

ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మే 18 వరకు లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ 2025లో మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఆ తర్వాత మే 20న క్వాలిఫయర్ మొదటి మ్యాచ్ జరుగుతుంది. మే 21న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. మే 23న క్వాలిఫయర్ 2వ మ్యాచ్ జరుగుతుంది. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై అందరిచూపు ఉంటుంది. తన స్పిన్ మాయాజాలంతో భారత్ కు అద్భుత విజయాలు అందించిన వరుణ్ చక్రవర్తి




ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తరఫున ఆడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్ లో దుమ్మురేపడానికి సిద్ధమవుతున్నాడు. అయితే, వరుణ్ చక్రవర్తి పేరుకే కాదు సంపాదనలోనూ చక్రవర్తినే. ఒక ఆర్కిటెక్ట్ నుంచి భారత క్రికెట్ ఆటగాడిగా మారిన అతని ప్రయాణం అసాధారణమైనది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. 2018లో తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో (టీఎన్‌పీఎల్) చోటు దక్కించుకుని అదరగొట్టడంతో 2019లో ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.8.40 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జట్టులో చేరిన తర్వాతే స్పిన్నర్‌గా నిలదొక్కుకున్నాడు. కోల్‌కతా జట్టులో నిలకడగా రాణిస్తుండటంతో గత ఐపీఎల్ వేలంలో రూ.12 కోట్లకు ఆ జట్టు అతడిని రిటైన్ చేసుకుంది. గత రెండు సీజన్లుగా 20 వికెట్లకు పైగా తీసిన అతను కేకేఆర్ బౌలింగ్ విభాగంలో కీలకంగా మారాడు. వరుణ్ చక్రవర్తి 2021లో శ్రీలంకతో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత 18 టీ20 మ్యాచ్‌లు ఆడి 7 వికెట్లకు పైగా ఎకానమీ రేటుతో 33 వికెట్లు తీశాడు. అతనికి ఇంకా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ లేనప్పటికీ, అతను ఒక అంతర్జాతీయ మ్యాచ్‌లో పాల్గొన్నందుకు రూ.1 లక్ష సంపాదిస్తున్నాడు. అలాగే, వరుణ్ చక్రవర్తి లోగో, ఆసిక్స్, విజనరీ 11, కోలెక్సియన్ వంటి బ్రాండ్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. ఒక బ్రాండ్ ఒప్పందానికి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు తీసుకుంటున్నాడు. వరుణ్ చక్రవర్తి గ్యారేజీలో విలువైన కార్లు కూడా ఉన్నాయి. చక్కటి డిజైన్, అధునాతన సాంకేతికతకు పేరుగాంచిన ఆడి క్యూ3, బీఎండబ్ల్యూ ఎక్స్1 కార్లు ఉన్నాయి. క్రిక్ ట్రాకర్ ప్రకారం వరుణ్ చక్రవర్తి అంచనా నికర విలువ రూ.40 కోట్లుగా ఉంది. అతనికి ఆదాయం ఐపీఎల్ ఒప్పందాలు, మ్యాచ్ ఫీజులు, బ్రాండ్ కాంట్రాక్టులు, పెట్టుబడుల ద్వారా వస్తుంది.

## ఢిల్లీ కొత్త కెప్టెన్‌గా అక్షర్ పటేల్

### అక్షర్ వైపే మొగ్గు చూపిన ఢిల్లీ యాజమాన్యం

ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్ తమ నూతన జట్టును ప్రకటించింది. స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను సారథిగా నామినేట్ చేసింది. గతేడాది మెగావేలానికి ముందు రూ.18 కోట్లతో తనను రిటైన్ చేసుకున్న ఢిల్లీ.. అతనిపై నమ్మకం ఉంచి, కెప్టెన్ గా నియమించింది. ఇక గతేడాది వేలంలో రూ.14 కోట్లకు కొనుగోలు చేసిన కేఎల్ రాహుల్ ను సారథిగా నియమిస్తారని అందరూ భావించినా, ఢిల్లీ యాజమాన్యం అక్షర్ వైపే మొగ్గు చూపింది. గురువారమే కెప్టెన్సీ ప్రకటనకు సంబంధించి యాడ్ ను రూపొందించింది. సీఐడీ తరహాలో కెప్టెన్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ పేరుతో సీఐడీ సీరియల్ హీరోతోపాటు ఇద్దరు ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో వీడియోను రూపొందించింది. శుక్రవారం కెప్టెన్ ప్రకటన ఉంటుందన్నట్లుగా పేర్కొంది. దానికి తగ్గట్లుగానే చెప్పిన సమయం మేరకు జట్టు సారథిని ప్రకటించింది. 2019 నుంచి నిలకడగా ఢిల్లీకి ఆడుతున్న అక్షర్.. గతేడాది నుంచి భారత జట్టుకు టీ20లో వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు.



గతేడాది టీ20 ప్రపంచకప్ ను భారత్ ను సాధించడంతోపాటు ఇంకా ఎన్నో ద్వైపాక్షిక సిరీస్ లను భారత్ సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. తనను సారథిగా నియమించిన జట్టు యాజమాన్యానికి అక్షర్ థాంక్స్ చెప్పాడు. ఇది తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు, జట్టులో అనుభవం గల ఆటగాళ్లు ఉండటంతో కొత్త బాధ్యత తనకేమీ కష్టం కాబోదని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు. ఢిల్లీ జట్టులోనే తను క్రికెటర్ గా ఎదిగానని, ఇప్పుడు జట్టును లీడ్ చేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నాడు. మరోవైపు కెప్టెన్ గా ఎన్నికైన అక్షర్ కు జట్టు సహ యజమాని పార్థ్ జిందాల్ విషెస్ చెప్పాడు. క్రికెటర్ గా అక్షర్ పరిణామం చెందడం దగ్గరగా చూశానని, సారథిగా కూడా తను రాణించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం వేచి చూసింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. శుక్రవారం సారథిని ప్రకటించింది. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయుర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గ చూపింది.

ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుండగా, ఢిల్లీ తొలి మ్యాచ్ విశాఖపట్నంలో ఈనెల 24న లక్నో సూపర్ జెయింట్స్ తో జరుగుతుంది. ఈనెల 17 నుంచి ఢిల్లీలో మూడు రోజులపాటు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి, ఆ తర్వాత వైజాగ్ వెళతారు. తాజా ప్రకటనతో ఐపీఎల్ లోని అన్ని జట్ల కెప్టెన్సీ ప్రకటన పూర్తి అయింది.

# మెగాస్టార్‌కి యు.కె పార్లమెంట్‌లో సన్మానం



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకికి హౌస్ ఆఫ్ కామన్స్ – యు.కె పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవి ని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కెలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు.. వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం.

ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కె కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం.

ం2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు.

# మే 9న 'హరి హర వీరమల్లు'

- మారిన 'హరి హర వీరమల్లు' విడుదల తేదీ
- మార్చి 28వ తేదీ నుంచి మే 9వ తేదీకి వాయిదా
- ఆలస్యంగా వచ్చినా సంచలనం సృష్టిస్తుందనే నమ్మకంతో చిత్ర బృందం

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని, మొదట మార్చి 28న విడుదల చేయాలని అనుకున్నారు. కానీ, ఇంకా నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నందున విడుదలను వాయిదా వేశారు. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్ లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు.



'హరి హర వీరమల్లు' చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. భారీ మరియు సోలో విడుదల కావడంతో.. ఇండియా, ఓవర్సీస్ అనే తేడా లేకుండా అన్ని చోట్లా ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా 'హరి హర వీరమల్లు' సినిమాని పూర్తి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభ గల ఈ సాంకేతిక బృందం, ప్రేక్షకులకు వెండితెరపై మరపురాని అనుభూతిని అందించబోతోంది.

పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ చిత్రంలో భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. యానిమల్, డాకు మహారాజ్ చిత్రాలతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. ప్రతినాయక పాత్రలో మరోసారి తనదైన ముద్ర వేయనున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'సంబరాల యేటిగట్టు'
# టీం సెలబ్రేట్స్ హెూలీ

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హిట్స్ కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ లో సాయి దుర్గ తేజ్ నెవెర్ బిఫోర్ అవతార్‌లో కనిపించనున్నారు. బ్లాక్‌బస్టర్ హనుమాన్‌తో భారీ విజయం సాధించిన తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హెూలీ శుభ సందర్భంగా, మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది మొత్తం టీం వారి ముఖాల్లో ఆనందంతో నిండినట్లు చూపిస్తుంది. సాయిధరమ్‌తేజ్ తన టీం ఉత్సాహపరిచేందుకు తన చేతిని పైకెత్తడం కనిపిస్తుంది. ఈ గెస్చర్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. ఇప్పటికే విడుదలైన కార్నేజ్ టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సంబరాల యేటిగట్టు చుట్టూ ఉన్న బజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. సంబరాల యేటిగట్టు షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం టీం హైదరాబాద్‌లో ఒక పాటను చిత్రీకరిస్తోంది. భారీ బడ్జెట్‌తో సంబరాల యేటిగట్టు సాయి దుర్గ తేజ్‌కు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక వెంచర్‌లో అద్భుతమైన సాంకేతిక బృందం ఉంది. వెట్రి పళనిసామి సినిమాటోగ్రఫీ, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, నవీన్ విజయ కృష్ణ ఎడిటింగ్, గాంధీ నడికుడికర్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది.






# "కానిస్టేబుల్"లోని 'మేఘం కురిసింది" పాటను విడుదల

చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఆదరించాలని మాజీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ లోని వెస్ట్ మారేడ్ పల్లి లోని తన కార్యాలయంలో జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై వరుణ్ సందేశ్, మధులిక జంటగా ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో బలగం జగదీష్ నిర్మించిన "కానిస్టేబుల్త్" చిత్రంలోని 'మేఘం కురిసింది... ' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ పాత్ర ప్రధానమైనదని అన్నారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, కుటుంబ నేపథ్యం, సస్పెన్స్, థ్రిల్లర్ అంశాలతో నిర్మించిన ఈ చిత్రం విజయవంతం కావాలని, ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. భారీ బడ్జెట్ తో నిర్మించే ఫ్యాన్ ఇండియా చిత్రాలలో కొన్ని మాత్రమే విజయవంతంగా ప్రదర్శించబడుతున్నాయని అన్నారు. సినీ పరిశ్రమలో తాము కూడా రాణించాలనే లక్ష్యంతో కొత్త నటీనటులు వస్తున్నారని, వారిని ప్రోత్సహించాలని అన్నారు. సందేశాత్మక చిత్రాలను తెలుగు ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని అన్నారు. దేశంలోనే హైదరాబాద్ నగరం సినీ హబ్ గా మారిందని చెప్పారు. చిత్ర నటీనటులు, యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీలీల సెట్ అవుద్దా...?



పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది. ఐతే శ్రీలీలతో కలిసి డ్యాన్స్ చేయాలంటే హీరోలు కాస్త కష్టపడాల్సి వస్తున్నా కూడా అమ్మడు మాత్రం తన ఫ్యాన్స్ ని అలరించేందుకు అదరగొట్టేస్తుంది. బోల్డ్ ట్రీట్ రాబిన్ హుడ్ వైబ్ చూస్తుంటే శ్రీలీల ఖాతాలో ఒక హిట్ పడేలా ఉంది. ఇక వీటితో పాటుగా పవర్ స్టార్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉండనే ఉంది. సో అమ్మడు మళ్లీ తన స్టార్ మేనియా కొనసాగించాలని చూస్తుంది. శ్రీలీల తప్పకుండా మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చేలా ఉంది. స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాలతో కూడా శ్రీలీల ఆకట్టుకుంటుంది. రాబిన్ హుడ్, మాస్ జాతర ఇలా టాలీవుడ్ లో మళ్లీ తన పంథా కొనసాగించాలని చూస్తుంది.

# "మంగపతి".. 'కోర్టు'లో నట విశ్వరూపం!

హీరో శివాజీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిశీలించాల్సిన అవసరం లేదు. తెలుగులో అనేక సినిమాల్లో హీరోగా నటించిన ఆయన తర్వాత కాలంలో సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తర్వాత బిగ్ బాస్ లో ఆయన ఎంట్రీ ఆ తర్వాత ఆయన వ్యక్తిత్వం చూసి అనేకమంది ఈ జనరేషన్ కిడ్స్ కూడా ఆయనకు అభిమానులుగా మారిపోయారు. ఇక ఆ తర్వాత ౘ90స్ అనే వెబ్ సిరీస్ తో మరోసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి చెరగని ముద్ర వేసుకున్నారు. అలాంటి శివాజీ తాజాగా నాని నిర్మాతగా రామ్ జగదీష్ అనే కొత్త కుర్రాడి దర్శకత్వంలో రూపొందించిన కోర్ట్ అనే సినిమాలో నటించాడు. ఈ సినిమాలో మంగపతి అనే పాత్రలో నటించాడు అనడం కంటే జీవించాడు అని చెప్పవచ్చు. స్క్రీన్ మీద శివాజీ కనపడిన ప్రతిసారి ఆయన నటన, ఆయన డైలాగ్ డెలివరీకి అభిమానులు ఫిదా అయిపోతున్నారు. అంతేకాక ఒక్కోసారి శివాజీ నటన చూసి చప్పట్లు చరుస్తూ అభినందిస్తున్నారు అంటే ఆయన ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయాడో అర్థం చేసుకోవచ్చు. మనం రియాలిటీలో చూసిన కొన్ని పాత్రలకు ఆపాదించుకునేలా ఆ పాత్ర ఉండటంతో చాలామంది శివాజీ పాత్రకు కనెక్ట్ అయిపోతున్నారు. కేవలం ఆడియన్స్ మాత్రమే కాదు విశ్లేషకులు సైతం తమ రివ్యూస్ లో శివాజీ నటన గురించి ప్రస్తావిస్తున్నారు. సినిమాల్లో రీఎంట్రీ ఇవ్వడం అందరూ చేస్తూనే ఉంటారు కానీ ఇలాంటి ఒక సాలిడ్ పాత్రతో రీఎంట్రీ ఇవ్వడం శివాజీకే చెల్లిందేమో. ఇక ఈ పాత్ర దెబ్బతో శివాజీకి సెకండ్ ఇన్నింగ్స్ లో మరిన్ని పాత్రలు లభిస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.



# హ్యాపీ బర్త్ డే టు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి

పలు సూపర్ హిట్ చిత్రాలకు మ్యూజిక్ అందిస్తూ సక్సెస్ ఫుల్ మ్యూజిక్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు గౌర హరి. ఆయన ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయన మ్యూజిక్ కంపోజ్ చేసిన హనుమాన్ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా ఘన విజయాన్ని అందుకుంది. పలు బాక్సాఫీస్ రికార్డులను క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. హనుమాన్ సక్సెస్ తర్వాత గౌర హరి పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. తేజ సజ్జ హీరోగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రూపొందిస్తున్న మిరాయి మూవీకి మ్యూజిక్ అందిస్తున్నారు గౌర హరి. ఈ సినిమా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో పాటు మరో బాలీవుడ్ మూవీకి సంగీతాన్ని అందిస్తున్నారు గౌర హరి. ఈ ఇయర్ ఆయనకు స్పెషల్‌గా ఉండబోతోంది. ఈ టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ మరిన్ని క్రేజీ మూవీస్ చేసేందుకు రెడీ అవుతున్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**